## వేర్వేరు పంచాయతీలుగా కొనసాగించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జంట గ్రామాల నాయకులు

వనపర్తి టౌన్, డిసెంబర్ 21 : మండలంలోని బలిజపల్లి, జంగమాయిపల్లి జంట గ్రామాలను వేర్వేరు గ్రామ పంచాయతీలుగా కొనసాగించాలని గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు గట్టు, నర్సింహా డ్డి, బాలస్వామి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మాజీ మంత్రి నిరంజన్ డ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి చొరవతో బలిజపల్లి, జంగమాయిపల్లి గ్రామాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా చేశారని, ప్రస్తుతం గ్రామంలో ఉన్న నాయకులు ప్రజల ఐక్యతను దెబ్బతీస్తూ విబేధాలను సృష్టించి మళ్లీ రెండు గ్రామాలను కలిపి ఉమ్మడి గ్రామ పంచాయతీగా చేసి లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. దీనికి మాజీ జెడ్పీటీసీ కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. ప్రజా భిప్రాయాన్ని తీసుకోకుండా ఏకప క్షంగా వ్యవహరించ డం సరియైనది కాదన్నారు. ఈ విషయం పై కలెక్టర్‌తో కలిసి వినతిపత్రం అందజేస్తామని ప్రజల అభిప్రా యాలను ప్రభుత్వం దృష్టికి తీసు త్తామన్నారు. సమావేశంలో ఉమ్మడి గ్రామాల నాయకులు రాములు, మంగయ్య, కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్, నరేశ్, రాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆహారోత్సవం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పెబ్బేరు, డిసెంబర్ 21: తెలంగాణ ఆహారోత్సవ కార్యక్రమం పెబ్బేరు పట్ట ణంలోని చెంచువాడ ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో జయరా ము మాట్లాడుతూ విద్యార్థులకు సమతుల్య ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు. పౌష్టికా హారలోపం రాకుండా జాగ్రత్తలు తీసు కోహలన్నారు. ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసగౌడ్, ఉపాధ్యాయులు విష్ణు వర్ధన్‌రావు, చిన్నరా ము పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు అమానుషం

గట్టులో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రెప్ప
- అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

గట్టు, డిసెంబర్ 21 : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలు అమాను షుని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రెప్ప అన్నారు. కేంద్ర మంత్రి మాటలను నిరసిస్తూ కేవీపీఎస్ నాయకులు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవర ణలో శనివారం ఆందో ళ నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్‌షా దిష్టి బొమ్మను నాయకులు దహనం చేశారు. అంబేద్కర్‌ను అవమానిస్తే రాజ్యాంగాన్ని అవమానించినట్టేనన్నారు. అమిత్‌షాపై బీజేపీ చర్యలు తీసు కోహలని కర్రెప్ప కోరారు. కార్యక్రమంలో నాయకులు తిమ్మప్ప, బద్రి, జయప్ప, కర్రెప్ప, రాముడు, నాగేశ్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

అమరచింత, డిసెంబర్ 21: అంబేద్కర్‌పై పార్ల మెంట్ సాక్షిగా అనుచిన వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షా ను తక్షణమే మంత్రి పదవి నుంచి తొల గించాలని సీపీఎం మండల కార్యదర్శి గోపి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్, కేవీపీఎస్ నాయకులు అజయ్, సీఐటీయూ నాయకులు రమేశ్ డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం రాత్రి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టి మహత్మగాంధీ చౌర స్తాలో అమిత్‌షా దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ప్రజాసం ఘ నాయకులు బుచ్చన్న, రాఘవేంద్ర, విజయ్, శ్రీనివాసులు, రవికుమార్ ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత



బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేస్తున్న నాయకులు

మదనా పురం, డిసెంబర్ 21 : మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన గొల్ల వెంకటేశ్ యాదవ్ గత కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ హైదరా బాద్ లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. అతను సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చొరవతో రూ.2,50,000 ఎల్‌వోసీ మంజూరైంది. ఈ ఎల్‌వోసీ శనివారం మండల నాయకుల బాధిత కటుంబానికి అందజేశారు. ఎల్‌వోసీ అందజేసిన వారిలో మాజీ ఎంపీపీ మహదేవన్‌గౌడ్, కురు మురి పాలక మండలి సభ్యుడు చక్రవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేఖర్, సత్యనారాయణ, గొల్లరాజు, లక్ష్మీకాం తొడ్డి, చీర్ల లక్ష్మయ్య, ఖాసీం, చిన్నారెడ్డి, ఖాజాబై, ఖాజా మైనోద్దీన్, న జీర్, కృష్ణ, మహేందర్, సురేశ్, గోపాల్, పురేందర్, అనంతరాములు, గోవింద్, మాసన్న తదితరులు పాల్గొన్నారు.

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.311 of 2024**
**Between :**
SHIRIRAM CHITS (P) LTD.
BR. Mahabubnagar ... **Disputant**
And
Ketavath Lingya and others ... **Opponents**
**NOTICE**
To
2. Lambadi Balaswamy S/o L. Eslavath Shukru, aged 37 years, Occ: SGT, Primary School, Pulleshwaram tanda of Gopalpet Mdl, Wanaparthy. (EMP: 1734814), R/o H.No.3-24, Tella Rallapalle Tanda, Ketepally, Pangal Mdl, Wanaparthy Dist.- 509120.
...**Opponents**
Claim for Recover of Rs.6,35,900/- (Rupees Six lakh Thirty five thousand nine hundred only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **28-12-2024** at **11-30 A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
**"By the order of the Arbitrator"**
Mahabubnagar
**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

# కాంగ్రెస్ కబంధ హస్తాల్లో కొనుగోలు కేంద్రాలు

- బీఆర్ఎస్‌వీ జిల్లా నేత కుర్వ పల్లయ్య ఆరోపణ
- టోకెన్లు ఇచ్చి వారమైనా గన్నీ బ్యాగులు ఇవ్వని నిర్వాహకులు
- కాంగ్రెస్ కార్యాలయాల్లో గన్నీ బ్యాగుల నిల్వ

పులికల్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్‌వీ జిల్లా నేత కుర్వ పల్లయ్య

అయిజ, డిసెంబర్ 21 : ప్రభుత్వం ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు కాంగ్రెస్ కబంధ హస్తాల్లో కొనసా గతున్నాయని, వడ్లు కొనుగోలు చేయాలని రైతులు మొత్తుకుంటున్నా బ్యాగులు ఇయ్యక, వడ్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్‌వీ జిల్లా నేత కుర్వ పల్లయ్య ఆరో పించారు. శనివారం అయిజ మండలంలోని పులికల్ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, రైతులు పడుతున్న ఇబ్బం దులు, కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఐకేపీ కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్న నిర్వాహకులు క్వింటాకు గన్నీ బ్యాగుల బరువు తగ్గట్టు వడ్లు సేకరించాల్సి ఉండగా, అదనంగా రెండు కేజీల వడ్లు అదనంగా సేకరిస్తున్నారని రైతులు వెల్లడించినట్లు పల్లయ్య తెలిపారు. బైనపల్లి గ్రామంలోని రైతులకు ఈనెల 15వ తేదీన టోకెన్లు ఇచ్చినప్పటికీ నేటికి వడ్లు కొనుగోలు చేయక ఇబ్బం దులకు గురి చేస్తున్నారని తెలిపారు. గన్నీ బ్యాగులను కాంగ్రెస్ కార్యాలయాల్లో నిల్వ చేసి, అనుకూలంగా ఉన్న రైతులు, కాంగ్రెస్ రైతులకు మొద టా బ్యాగులను ఇచ్చి వారి వడ్లనే కొనుగోలు చేస్తున్నారని ఆరో పించారు. పులికల్ వడ్ల కొను గోలు కేంద్ర నిర్వాహకులకు అధికారులు కొమ్ముకాస్తుండటం తోనేవారి ఆడిందే ఆటగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గన్నీ బ్యాగులను పంచాయతీ, రైతు వేదిక, ఐకేపీ భవనాల్లో భద్రపర్చాల్సి ఉండగా, కాంగ్రెస్ కార్యాల యాల్లో నిల్వ చేయడమేమిమ టని ప్రశ్నించారు. గన్నీ బ్యాగులు ఇచ్చి వడ్లను కొను గోలు చేయాలని ప్రశ్నించే రైతులపై నిర్వాహకులు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని వెల్లడించారు. ఎవరికైనా చెప్పుకోండి మేము చెప్పినప్పుడే రావాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రైతులు వాపోతున్నట్లు చెప్పారు. వడ్లు సకాలంలో కొనుగోలు చేయకుండా రైతులను నట్టేటముంచుతున్నారన్నారు. అధికారుల అలసత్వం వల్ల వర్షాలు వస్తే తమ పరిస్థి తొటని రైతులు ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు పులికల్ కొనుగోలు కేంద్రంలో సన్నరకం వడ్లకు బోనస్ ఇవ్వలేదని తెలిపారు. అధికారులు ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి, సన్నరకాలకు బోన స్‌విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మండల అధ్య క్షుడు మత్తాలి, నాయకులు మాధవ్, రైతులు తిరుమలేశ్, లక్ష్మన్న, భీమన్న, ఈరన్న, రంగన్న పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మాట్లాడుతున్న యోగా శిక్షకురాలు సుగుణ

## యోగాతో అనేక ఉపయోగాలు

వనపర్తి, డిసెంబర్ 21(నమస్తే తెలంగాణ) : ధ్యానం, యోగా చేయడంతో విద్యార్థులకు అనేక ఉపయోగాలున్నాయని, ఏకాగ్రత, సానుకూల దృక్పథం పెరుగుతుందని వనపర్తి జిల్లా యోగా శిక్షకురాలు సుగుణ పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఝాన్సీ అధ్యక్షతన యోగా దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ ప్రస్తుతం చిన్న వయస్సులోనే అనా రోగ్యాల బారిన పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చిన్న వయస్సు నుంచే యోగాభ్యాసనం అలవాటు చేసుకున్నట్లైతే ఎలాంటి అనారోగ్యం దరి చేరదన్నారు. ప్రస్తుతం ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఏర్పడిందని, ప్రతిఒక్కరూ విద్యార్థి దశ నుంచే యోగాను అలవాటు చేసు కోహలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఝాన్సీ మాట్లాడుతూ విద్యార్థులు యోగాను దినచర్యలో భాగం చేసు కోహలని సూచించారు.

### 'ఆరోగ్యమే మహాభాగ్యం'

కొత్తకోట, డిసెంబర్ 21: ప్రపంచ ధ్యాన దినోత్సవ సందర్భంగా కొత్తకోట ఆరోగ్య వాకింగ్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన ధ్యాన శిక్షకులు రమేశ్ రాజా ధ్యానం చేసే పద్ధతులు, విధానాలు, ధ్యానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. యోగా, ధ్యానం చేయడం వలన సర్వరోగాలు నివారించబడి ఆరోగ్య సమాజం ఏర్పడుతుందని తెలిపారు. యోగా, ధ్యానం, ఆసనాలను ప్రపంచానికి అందించిన గొప్ప ఘనత మన భారత డేశానిదేనని ఆయన కొనియా డారు. అనంతరం ఆరోగ్య వాకింగ్ క్లబ్ సభ్యులతో సంగీత ధ్యానం చేయించి అబ్బురపరిచారు. కార్యక్రమంలో ఆరోగ్య వాకింగ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

వనపర్తి టౌన్, డిసెంబర్ 21 : జిల్లా కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఉపాధ్యా యులు, అధ్యాపకులు విద్యార్థులు కలిసి ధ్యానం చేశారు. ధ్యానం ద్వారా ఏకాగ్రత, సమస్యలను అదుపులో ఉంచుకోవడం శ్వాస వీధ ద్యాసే ధ్యానమని పలువురు అన్నారు. కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం గురురాజ్ యాదవ్,

పాన్‌గల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ధ్యానం చేస్తున్న అధ్యాపకులు

కంటె నిరంజ నయ్య, కళాశాలల యాజమాన్య సభ్యులు కృష్ణయ్య, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, నిరంజన్ పలీ, మల్లికార్జున్, మోహన్, వీరభద్రయ్య పాల్గొన్నారు.

### విద్యార్థులు ధ్యానం అలవర్చుకోవాలి

పాన్‌గల్, డిసెంబర్ 21: విద్యార్థులు ధ్యానాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ధ్యానం దినోత్సవాన్ని పురస్కరిం చకొని శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి ధ్యానం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల రోగాల నివార ణకు ధ్యానం చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో కేసు ఛేదన

గట్టు, డిసెంబర్ 21 : ఎస్సీ శ్రీనివాసరావు చొరవతో బాలిక మిస్సింగ్ కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. పోలీసుల కథనం ప్రకారం వార్షిక తనిఖీలో భాగంగా ఎస్సీ గట్టు పోలీస్‌స్టే షన్‌కు శుక్రవారం వచ్చారు. తనిఖీ పూర్తయిన తరువాత ఎస్సీ తిరుగు పయనం అవుతుండగా ఓ గ్రామానికి చెందిన దంపతులు ఎస్సీని కలిసి తమ కూతురు కొద్దిరో జుల కిందట కనబడకుండా పోయిందని, ఈ విషయం గురించి ఫిర్యాదు చేశామని వివరించారు. ఈ సందర్భంగా ఎస్సీ అక్కడే ఉన్న సీఐ శ్రీను, ఎస్సై కేటీ మల్లేశ్‌లను కేసు వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. కేసును త్వరితగతిన ఛేదించేం దుకు ఎస్సీ వారికి సూచనలు చేశారు. కాగా సాంకేతికతతోపాటు ఇతర ఆధారాలను వినియో గించి పోలీసులు 24గం టల్లో కేసును ఛేదించి బాలికను భరోసా కేంద్రానికి పంపించారు. ఈ సందర్భంగా బాలిక తల్లిదండ్రులు ఎస్సీ శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## అయోమయంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక

వడ్డేపల్లి, డిసెంబర్ 21 : ఇందిరమ్మ ఇండ్లకు అర్హులు దరఖాస్తుచేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించగా ఆయా గ్రామాల్లో అవసరమైన వారు దరఖాస్తులు చేసుకున్నారు. నాలుగురోజులుగా ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు చేసుకున్న వారి లిస్టు పట్టుకొని అధికారులు గ్రామాల్లో విచారణ చేప ట్టారు. అయితే ఇండ్లు కావాలని దర ఖాస్తులు పెట్టుకున్న వారి పేర్లు లిస్టుల్లో సగానికి పైగా లేవని పేదలు వాపోతున్నారు. ఎక్కడ ఏమి జరి గిదో మాపేర్లు ఎందుకు లిస్టులో లేవో చెప్పాలని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో రామకృష్ణను వివరణ కోరగా దర ఖాస్తు చేసుకున్న అందరి పేర్లు ఆన్‌లైన్‌లో డాటా నమోదు చేయకముందే ఆన్‌లైన్ సైట్ బంద్ అయ్యిందని, అందుకని అందరి పేర్లు రాలేదని, రాష్ట్రం మొత్తం ఇదే సమస్య ఉందన్నారు.

## తొంబై రోజు లు తల్లిదండ్రులు బాధ్యత వహించాలి

ధరూరు, డిసెంబర్ 21 : పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ఇంకా తొంబై రోజుల సమయం మాత్రమే ఉన్నందున తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఎంఈవో రవీంద్ర బాబు అన్నారు. మండలంలోని రేవులపల్లిలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వ హించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమా శేంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గత పరీక్షల్లో విద్యార్థులు చూపిన ప్రతిభ, హాజరు శాతం గురించి తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పించారు. ఇప్పటి నుంచే విద్యార్థులను ప్రణాళికతో చదివించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు పనులు చెప్పకుండా, వారు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండేలా జాగ్రత్త వహిస్తూ చదివేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిమ్మారెడ్డి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చాగదోణలో..తాగునీటి రగడ

- బావి నుంచి నీటిని తీసుకెళ్లనీయడంలేదు
- డిప్యూటీ తాసీల్దార్‌కు ప్రజాసంఘాల ఫిర్యాదు

గట్టు, డిసెంబర్ 21 : మండలంలోని చాగ దోణలో తాగునీటి రగడ ఏర్పడింది. ఏండ్ల నుంచి గ్రామం శివారులో ఉన్న బావి నుంచి నీటిని తెచ్చుకుంటున్న దళితులను రానీయకుండా కొందరు అడ్డుకుంటున్నా రని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్, ఆర్ఎస్‌పీ టీం జిల్లా అధ్య క్షుడు సునంద్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు డిప్యూటీ తాసిల్దార్ శివశంకర్‌కు వినతిపత్రాన్ని శనివారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకరన్న, దేవన్న, సామేల్, ఫ్రాన్సిస్ తదతరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా చాలాకాలంగా మిషన్ భగీరథ తాగునీరు రావడం లేదని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీజేవైఎం అధ్య క్షుడు వీర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో దళితులు, గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి ఆంజ నేయులుకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో నీటి కొరత లేకుండా చూడాలని వారు పీఎ సీను కోరారు.

## ఆర్‌టీఐపై పూర్తి అవగాహన ఉండాలి

గద్వాల టౌన్, డిసెంబర్ 21: ఆర్‌టీఐ యాక్ట్‌పై ప్రతి ఒక్కరూ అవగా హన కలిగి ఉండాలని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ మహ బూబ్‌నగర్ జిల్లా ప్రాంతీయ శిక్షణ మేనేజర్ హన్మంతు సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఆర్ టీఐపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా శనివారం వివిధ శాఖల అధికారులు, ఉద్యో గులు ఆయనతో పాటు రిసోర్స్ పర్సన్ శ్రీధర్ రెడ్డిఅవగా హన కల్పించారు. దర ఖాస్తుదారుడు ప్రభుత్వ కార్యాలయానికి సంబంధించిన వివరాలు, విధులు, పనిచేసే ఉద్యో గులు, అధికారుల పర్య వేక్షణ వంటి సమాచారాన్ని తెలుసు కోవచ్చునని చెప్పారు. సమాచారాన్ని పొందాలనుకున్న అభ్యర్థి నిర్ణీత రుసుమును చెల్లించాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థి దర ఖాస్తుకు ముప్పై రోజుల్లో సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబం ధిత అధికారిపై ఉంటుందన్నారు. అలాగే ఆర్ టీఐ అమలు, నియమాలపై అవగా హన కల్పించారు.

# వ్యక్తి దారుణహత్య

- ఒంటిపై బట్టలు తీసుకెళ్లిన దుండగులు

మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ , ఎస్సైలు

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 21 : సరిహద్దులోని పంట పొలాల వద్ద తెల్లవారుజా మున ఒక వ్యక్తి దారు ణహత్యకు గురైన ఘటన ఉండవెల్లి మండలం బైరాపురం గ్రామ సమీపంలో అలం పుల్ రైల్వ్ స్టేషన్‌కు వెళ్లే దారిలో చోటుచేసుకున్నది. డీఎస్పీ సత్యనారాయణ కథనం ప్రకారం ఉండవెల్లి మండలంలోని బైరాపురం గ్రామ శివారులో వ్యక్తి మృతి చెంది ఉన్నాడని పొలాలకు వెళ్లే రైతులు సమాచారం ఇవ్వడంతో అలం పుల్, ఉండవెల్లి పోలీసులతో ఘటనా స్థలానికి చేరుకున్నామని తెలిపారు. మృతి చెందిన వ్యక్తిపై ఎలాంటి బట్టలు లేకపోవడం, రక్తగాయాలు కావడంతో డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం రప్పించామని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ సత్యనారాయణ వివరాలు వెల్లడించారు. అలం పుల్ రైల్వ్‌స్టే షన్‌కు వెళ్లే దారిలో రాఘవ పొగాకు పొలం వద్ద 50 ఏండ్ల వ్యక్తి మృతి చెంది ఉన్నాడని అతని శరీరంపై తెల్లటి బనియన్ తప్పా ఎలాంటి దుస్తులు లేవని తెలిపారు. తలకు, నుదిటిపై, తల వెనకాల భాగంలో గాయాలయ్యాయని తెలిపారు. ఎడమ చేతి ఉంగరపు వెలికి సిల్వర్ కలర్ ఉంగరం ఉందని గుర్తు తెలియని వ్యక్తి గా కేసు నమో దు చేశామని, పోస్టుమార్టం నిమిత్తం అలంపూర్ దవా ఖానకు తరలించినట్లు తెలిపారు. హత్య, ఇతర కారణాల అనే దానిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని డీఎ స్పీ వివరించారు. కార్యక్రమంలో ఎస్సైలు వెంకటస్వామి, వెంక ట్రేశ్వర్లు, సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

### వ్యక్తి మృతిపై పలు అనుమానాలు

తెలంగాణ సరిహద్దు పక్కనే కర్నూల్ జిల్లా ఉండటంతో అక్కడి ఫ్యాక్షన్ గొడవలు ఇక్కడి వరకు చేరుతున్నాయి. గతంలో కూడా అక్కడ హత్యలు చేసి తెలంగాణ సరిహద్దులో మృతప్పా ఎలాంటి దుస్తులు లేవని తెలిపారు. తలకు, నుదిటిపై, తల వెనకాల భాగంలో గాయాలయ్యాయని తెలిపారు. ఎడమ చేతి ఉంగరపు వెలికి సిల్వర్ కలర్ ఉంగరం ఉందని గుర్తు తెలియని వ్యక్తి గింది కాదని ఎక్కడో హత్య చేసి ఇక్కడ తేచ్చి పడేసినట్లు కనిపిస్తుంది. ఒంటిపై బట్టలు లేకపోవడం చూస్తే బట్టలు ఉంటే మని షి గుర్తు పడుతారని దుండగులు హత్య చేసి బట్టలను తీసు క్నెన్నట్లు తెలు స్తోంది. మృతదేహాన్ని రోడ్డుపై నుంచి ఈడ్చుకుంటూ వెళ్లినట్లు, రాయితో తల పగలగొట్టినట్లు దృశ్యాలు కనిపిస్తున్నాయి. డాగ్‌స్క్వాడ్ కూడా బైరాపురం, నుంచి కర్నూల్ వెళ్లే రోడ్డు వరకు వెళ్లడంతో కర్నూల్, అలంపూర్ నుంచి నందికొ ట్కూర్ వెళ్లే దారిలో నుంచి ఈ వ్యక్తిని తేచ్చి ఇక్కడ పడేసినట్లు పక్కా ప్రణాళికతో హత్య చేసినట్లు అర్థమవుతుంది.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

పెబ్బేరులో గణితావధానం నిర్వహిస్తున్న అనంతప్ప

ఖిల్లా ఘణపురం, డిసెంబర్ 21 : జాతీయ గణిత దినోత్సవాన్ని శనివారం మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జీహెచ్ఎం కాళిదాస్ అధ్య క్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎంఈవో జయశంకర్, బాలికల పాఠశాల జీహెచ్ఎం మునావర్ సుల్తానా హాజరై గణిత ప్రదర్శనను ప్రారంభించారు. గణిత ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, భానుప్రకాశ్, అయేషా సహకారంతో విద్యార్థులు 70ప్రదర్శనలు త యారు చేశారు.

### అయిజ మండలంలో..

అయిజ, డిసెంబర్ 21 : దేశం గర్వించ దగ్గ శాస్త్రవేత్తల్లో గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ ఒకరని హెచ్ఎం సోమ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఉత్త నూల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. అనంతరం గణితంపై విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అంద జేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు 1792 ఆకారంలో ప్రదర్శన నిర్వహించారు.

### పెబ్బేరులో గణిత అవధానం

పెబ్బేరు, డిసెంబర్ 21: శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పెబ్బేరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం గణిత అవధానం నిర్వహించారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ అనంతప్ప కళ్లకు గంతలు కట్టుకొని వందసంఖ్యల పేర్లు సునాయసంగా చెప్పి విద్యార్థులను ఆకట్టుకున్నారు.

### కృష్ణవేణి పాఠశాలలో ..

కొత్తకోట, డిసెంబర్ 21: గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను కృష్ణవేణి టాలెంట్ పాఠశాలల్లో శనివారం ముందుస్తుగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతి థిగా ఎంఈవో కృష్ణయ్య హాజరయ్యారు. విద్యార్థులు గణితశాస్త్రం యొక్క విశిష్టతను గురించి తెలియజేస్తూ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈవో ప్రశంసాపత్రం అంద జేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ గట్టు మల్లేశ్, ప్రిన్సిపాల్ గట్టు పల్లవి , ఉపాధ్యా యులు ఉన్నారు.

### మల్దకల్ మండలంలో..

మల్దకల్, డిసెంబర్ 21 : గణిత పితామహుడు శ్రీనివాసరామానుజన్ జయంతిని మండలకేంద్రంతో పాటు పాల్వాయి, పెద్దొడ్డి గ్రామాల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో ఎంఈవో సురేశ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసర చన, క్విజ్ పోటీలను నిర్వహిం చా పాల్వాయి పాఠశాలలో హెచ్ఎం వెంకటేశ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. అలాగే 1729 సంఖ్య ఆకారంలో విద్యార్థులు కూర్చోన్నారు. పెద్దొడ్డి పాఠశాలలో విద్యార్థులకు పోటీలను నిర్వ హించి గెలు పొందిన విద్యార్థులకు బహుమతులను అంద జేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంక టయ్య, ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్, విజయ్ భాస్కర్ రెడ్డి నాగరాజు, చక్రధర్, రాజేశ్వర్‌రెడ్డి, మణెమ్మ, ప్రశాంతి వరలక్ష్మి పాల్గొన్నారు.

### మనిషి మనుగడలో గణితం 